# దేశానికే రోల్‌మోడల్

■ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

అంతర్గాం, జూన్ 19 : ఆకుపచ్చ తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం దేశానికే రోల్‌మోడల్ అయిందని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అంతర్గాం మండలం కుందనపల్లి జీపీ పరిధిలో రైల్వే బ్రిడ్జి వద్ద కన్నాల అటవీ బ్లాక్‌లో సోమవారం హరితోత్సవం నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి వారు మొక్కలు నాటారు. అనంతరం ఫొటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. హరిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అధికంగా పరిశ్రమలు ఉండడం వల్ల కాలుష్యం ఎక్కువగా వెలువడుతుందని, మిగిలిన ప్రాంతాల కంటే ఇక్కడ ఎక్కువగా మొక్కలు నాటాలని సూచించారు. భవిష్యత్ తరాలకు నివాస యోగ్యమైన పర్యావరణాన్ని అందించేందుకు సీఎం కేసీఆర్ తలపెట్టిన గొప్ప కార్యక్రమం తెలంగాణకు హరితహారం అని స్పష్టం చేశారు. దీని వల్ల దాదాపు 7.7 శాతం గ్రీన్ కవర్ పెరిగినట్లు కేంద్ర అటవీశాఖ పేర్కొనడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ దీపక్ కుమార్, అంతర్గాం జడ్పీటీసీ ఆముల నారాయణ, రామగుండం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, అంతర్గాం మండల వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీమహేందర్ రెడ్డి, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



*మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. మనిషి తన జీవితంలో 8 చెట్లను పెంచాలి. తెలంగాణకు హరితహారం ద్వారా ప్రజలందరి భాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చదనం ఘననీయంగా పెరిగింది. పెద్దపల్లి జిల్లాలో పరిశ్రమలు, కోల్‌బెల్ట్ ఉన్నందున మరింత విస్తృతంగా పచ్చదనం పెంచాల్సిన అవసరమున్నది. గ్రామీణ, పట్టణ ప్రాంత్లో ట్రాక్టర్, ట్యాంకర్లతో మొక్కలకు నీరందించాలి. ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేస్తున్నాం.*

**- సంగీతాసత్యనారాయణ, కలెక్టర్, పెద్దపల్లి**

# హరితహారం దేశానికే ఆదర్శం

■ పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్, జూన్19 : హరిత హారం దేశానికే ఆదర్శమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఈ దిశగా బృహత్తర కార్యక్రమం హరితహారానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కాల్వశ్రీరాంపూర్‌లో సోమవారం నిర్వహించిన హరితోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం పడావుపడ్డ బీడు భూముల్లో లక్షలాది మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి రక్షించాలని సూచించారు. గతేడాది మాదిరిగానే ఈ యేడు సైతం పల్లెల్లో పండ్ల మొక్కలను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మనమంతా అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఆడెపు శ్రీదేవిరాజు, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష, ఎంపీడీవో రాంమోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, ఏవో నాగార్జున, ఉప సర్పంచ్ కర్ణాకర్‌రావు, ఏపీవో మంజుల, కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఎంఈవో రాజయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారానికి అంకితమవుదాం

■ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు

వేములవాడ, జూన్ 19: ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన హరిత మహోత్సవంలో గొప్పగా మొక్కలు నాటి హరితహారానికి అంకితమవుదామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ బాబు పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని చెక్కపల్లి రహదారిలో సోమవారం హరిత మహోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రమేశ్ బాబు హాజరై, మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ తలపెట్టిన హరితహారం కారణంగా రాష్ట్రంలో అడవులు ఎనిమిది శాతం పెరిగాయని గుర్తు చేశారు. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ హరితహారంలో సంపూర్ణంగా పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. హరితహారంలో భాగంగా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఏటా లక్షా 20 వేల మొక్కల టార్గెట్‌తో నాటుతున్నారని చెప్పారు. అందులో భాగంగా 80 వేల మొక్కలను ప్రతి ఇంటికీ 6 మొక్కల చొప్పున అందిస్తూ నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి రామచందర్, యాచమనేని శ్రీనివాసరావు, బింగి మహేశ్, ఇప్పపూల అజయ్, నరాల శేఖర్, మేనేజర్ సంపత్ రెడ్డి, ఏఈ నర్మదా, కోఆప్షన్ సభ్యులు బాబున్, పార్టీ అధ్యక్షులు పుల్కం రాజు, నాయకులు రామతీర్థపు రాజు, అయిల్నేని సుధాకర్ రావు, కందుల క్రాంతి కుమార్, కుమ్మరి శ్రీనివాస్, నరాల దేవేందర్, జడల శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# హరిత తెలంగాణే సర్కారు లక్ష్యం

- 273 కోట్ల మొక్కలు నాటి రికార్డు నెలకొల్పాం
- ఓట్ల కోసం ఎవరూ మొక్కలు నాటరు
- పర్యావరణ పరిరక్షణ కోసం చర్యలు
- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- హరిత దినోత్సవంలో పాల్గొన్న అమాత్యుడు
- సారంగాపూర్ అటవీ ప్రాంతంలో హరితహారం
- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ భాషా


విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి/సారంగాపూర్, జూన్ 19: భవితరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత, హరిత తెలంగాణ సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ఎస్సీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా 2.73 కోట్ల మొక్కలు నాటి తెలంగాణ సర్కారు చరిత్ర సృష్టించిందని, సీఎం కేసీఆర్ ముందు చూపున్న వ్యక్తి అని మంత్రి పేర్కొన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సారంగాపూర్‌లోని బతుకమ్మ కుంట అటవీ ప్రాంతంలో అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించినహరితోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ దావ వసంత, కలెక్టర్ యాస్మిన్ భాషా, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలోని సోషల్ ఫారెస్ట్‌లో జడ్పీ చైర్ పర్సన్, డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డితో కలిసి మంత్రి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ, హరిత హారం కార్యక్రమంలో భాగంగా 8వ విడుతలో రాష్ట్రంలో 270కోట్లు మొక్కలు నాటడమే లక్ష్యం కాగా 273కోట్లు నాటి వరల్డ్ రికార్డు నెలకొల్పామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో మొక్కలను నాటి పచ్చదనం కల్పించాలనేది సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామాల్లో హరిత హారంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొందన్నారు. సమతౌల్య వాతావరణం అందించాలంటే మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓట్ల కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎవరూ తీసుకోరని చెప్పారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని సీఎం కేసీఆర్ పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో రాణిస్తున్నదన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంటే ఎందుకని కొందరు అంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఎనిమిదేళ్లలో సీఎం కేసీఆర్ తీసుకుంటున్న చర్యలతో అడవులు 33శాతం పెరిగాయన్నారు. చిట్టడవులు పెంచాలనే సీఎం సంకల్పంతో యాదాద్రి మాడల్‌లో జగిత్యాలలోని తారకరామ నగర్‌లో మియావాకి ప్లాంటేషన్ ఏర్పాటు చేసుకుని 2వ అవార్డును దక్కించుకున్నామన్నారు. సారంగాపూర్ నుంచి పోతారం వెళ్లే ప్రధాన రహదారి వెంట పంచాయతీ ఆధ్వర్యంలో నాటిన మామిడి మొక్కలు మూడేళ్లలోనే ఎదిగి పచ్చదనం పంచుతున్నాయన్నారు. కొత్తగా ఏర్పడిన నాయకపు గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ మొక్కలు ఏపుగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. తెలంగాణ ఆచరిస్తున్నదే దేశం అనుసరిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చుతున్న సీఎం కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. జడ్పీ చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ హరిత హారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ప్రజాప్రతినిధులు, అధికారులు, అందరి కృషితో 93 శాతం బతికాయన్నారు. జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రతి గ్రామం, ఇండ్లల్లో మొక్కలు పెంచాలని సూచించారు. సీఎం కేసీఆర్ ఆకాంక్ష అయిన హరిత హారం కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. కలెక్టర్ యాస్మిన్‌బాషా మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఈ నెల 2 నుంచి 22 వరకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటుతున్నామన్నారు. గ్రీన్ యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామన్నారు. జిల్లాలో అటవీ శాతం 7.7శాతం పెరిగిందన్నారు. హరిత నిధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులయ్యారని, అందులో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారని అన్నారు. శతాబ్ది వనాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా మొక్కలు నాటుతున్నామని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని, విరివిగా మొక్కలు నాటాలని, మొక్కల ఆవశ్యకతను వివరించారు. అనంతరం అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ వెంకటేశ్వర్ రావు, ఆర్డీఓ మాధురి, ఎంపీపీ కోల జమున, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, సర్పంచ్ గుర్రాల రాజేంధర్, మండల రైతుబంధు కన్వీనర్ కోల శ్రీనివాస్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, యువత, విద్యార్థులు, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం

- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం హరితహారం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్


మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల అర్బన్, జూన్ 19 : ఆకుపచ్చ తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని, ప్రపంచంలోనే అతిపెద్ద మూడో మానవ ప్రయత్నం హరితహారం కార్యక్రమమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లాకేంద్రంలోని రోటరీ పార్కు, పరేడ్ గ్రౌండ్‌తోపాటు నూతనంగా నిర్మిస్తున్న డీపీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించిన హరితోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మొక్కలు నాటి మాట్లాడారు. పచ్చదనం కోసం గతంలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఉద్యమాలు చేశాయని, ప్రపంచంలోనే అతి పెద్ద మూడో మానవ ప్రయత్నం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరితహారం కార్యక్రమమన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 230 కోట్ల మొక్కలు నాటారని, ఈ సంవత్సరం 19 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పచ్చదనం పెంచే దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని, 12,671 గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేశామని, కాంపా నిధులు ₹400 కోట్లను నర్సరీల ఏర్పాటుకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. జగిత్యాల పట్టణంలో 5 పెద్ద నర్సరీలను ఏర్పాటు చేశామని, టీఆర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మియావాకి జిల్లాకే తలమానికంగా మారిందన్నారు. 150 వివిధ రకాల మొక్కలతో మియావాకి ఏర్పాటు చేశామని, పట్టణంలో వివిధ చోట్ల నూతన పార్కులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లో పచ్చదనం అభివృద్ధికి అవార్డు సైతం వచ్చిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పచ్చదనానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. డీడీఈ అనే ఢిల్లీ కన్సల్టెన్సీ జగిత్యాల 90 శాతం నిండిపోయిందని నివేదిక ఇవ్వగా జగిత్యాల పరిసర గ్రామాలను, రెవెన్యూ భూములను పట్టణంలో కలపడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జగిత్యాల పట్టణం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. పట్టణంలో 14 జోన్లలో 121 సర్వే నంబర్‌లు మార్పు చేయడం జరిగిందని పేర్కొన్నారు. హరితహారం ఒక గొప్ప పుణ్య కార్యక్రమమన్నారు. చెట్లను ఇంకా కాపాడే బాధ్యత ప్రజాప్రతినిధులతోపాటు ప్రజలపైనా ఉందని విజ్ఞప్తి చేశారు. పర్యావరణం అనేది ఒకరి సొత్తు కాదు అందరిది దీన్ని కాపాడే హక్కు అందరికీ ఉంటుందన్నారు. మానవ ప్రయత్నంగా మనమంతా స్వచ్ఛమైన హృదయంతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జగిత్యాల మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ నరేశ్, డీఈ రాజేశ్వర్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.